# కేసీఆర్ ఆశీస్సులు తీసుకున్న ఆదర్శ్ రెడ్డి దంపతులు

## పటాన్‌చెరు బీఆర్ఎస్ బలోపేతంపై చర్చ

రామచంద్రపురం(సిరి న్యూస్ 09) : పటాన్‌చెరు నియోజక వర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి, భారతినగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి సోమవారం ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.



2

www.siridaily.com

RNI TG TEL/ 26/A0381

# సిరి

People's Voice వార్తపత్రిక

మంగళవారం
10-03-2026

సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 80

MEDAK, SANGAREDDY, SIDDIPET

పేజీలు : 10




# రాష్ట్రంలోని రెండవ హజ్ హౌస్ నిర్మాణం సిద్దిపేటలోనే..


- 35 సంవత్సరాల క్రితమే ఇఫ్తార్ విందును ప్రారంభించిన కేసీఆర్
- రంజాన్ పండుగను అధికారికంగా నిర్వహించింది కేసీఆర్ ప్రభుత్వం
- మాజీ మంత్రి, అసెంబ్లీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఎమ్మెల్యే హరీష్ రావు

35 సంవత్సరాల క్రితమే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సిద్దిపేట నియోజకవర్గం లోని చింతమడకలో ఇఫ్తార్ విందును ప్రారంభించారని మాజీ మంత్రి, డిప్యుటీ ఫ్లోర్ లీడర్ ఎమ్మెల్యే హరీష్ రావు తెలిపారు . రంజాన్ మాసం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎగ్బాల్ మినార్ ఈద్గా మైదానంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సిద్దిపేటలో ప్రారంభమైన ఇఫ్తార్ విందులు నేడు దేశవ్యాప్తంగా కొనసాగుతున్నాయన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కేసిఆర్ పాలన కొనసాగించారని గుర్తు చేశారు. రాష్ట్రంలోనే హైదరాబాద్ తర్వాత మొట్టమొదటి హజ్ హౌస్ నిర్మాణం సిద్దిపేట లోనే జరిగిందన్నారు. సిద్దిపేట అభివృద్ధిలో రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిందన్నారు.

సిద్దిపేట, ( సిరి న్యూస్)



3






# కష్టాలు తీరేదెన్నడో?

## నెలలు గడుస్తున్నా తప్పని తిప్పలు

- వెంచర్ బాధిత రైతుల గోడు పట్టదా..
- నత్త నడకన అధికారుల పరిష్కార చర్యలు
- గంపెడాశతో ముచ్చటగా మూడోసారి ప్రజావాణిలో రైతుల ఫిర్యాదు

నిర్సింగి మండల పరిధి గ్రామమైన శంఖాపూర్ లో సరైన అనుమతులు లేకుండా వెలిసిన శ్రీకర హౌసింగ్ ప్రాజెక్ట్ లిమిటెడ్ వెంచర్ వల్ల పరిసర ప్రాంత రైతులకు కలుగుతున్న కష్టాలు ఇప్పట్లో పూర్తిగా తొలిగేట్లు కనబడడం లేదు. ఓపెన్ వెంచర్ గా అనుమతులు పొంది, అనుమతులకు విరుద్ధంగా వెంచర్ చుట్టూ అక్రమ ప్రహరీ గోడలు, గేటు ఏర్పాటు చేసి రైతులకు రాకపోకలకు వీలు లేకుండా ఇబ్బందులకు గురి చేసారు. దీంతో పలుమార్లు రైతులు ఆందోళనలు చేపట్టారు. గతంలో ప్రజావాణిలో ఫిర్యాదులు చేసినా.. అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు.. తాజాగా కలెక్టర్ ప్రతిమాసింగ్ కి సైతం ఫిర్యాదు చేశారు.. ఇప్పటికైనా సమస్య పరిష్కారం దొరుకుతుందో లేదో వేచి చూడాల్సిందే.

-నార్సింగి, (సిరి న్యూస్)

4



# మేము ప్రజలకు జవాబుదారి

- ట్యాక్స్ పెంచితే సహించేది లేదు
- ప్రజలను ఇబ్బంది పెట్టె నిర్ణయాలు తీసుకోవద్దు
- వేసవి లో నీటి ఏద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలి
- పారిశుధ్య నివారణకు ప్రత్యేక దృష్టి
- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు

5



# ప్రజావాణి అర్జీలపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

- పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులను అర్హత మేరకు త్వరితగతిన పరిష్కరించాలి
- జిల్లా అధికారుల క్షేత్రస్థాయి పర్యటనలలో పాల్గొనాలి
- చిత్తశుద్ధితో ప్రభుత్వ పథకాలు ప్రజలకు
- అత్యంత చేరవు చేయాలి
- ప్రజావాణిలో 80 దరఖాస్తులు స్వీకరణ
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



4







# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం

## సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

**సంగారెడ్డి,మార్చి 9(సిరి న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగు పడటంతో పాటు పారిశుధ్యం, విద్యార్థులకు అందే సౌకర్యాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఇస్నాపూర్‌లోని జెడ్పీ హైస్కూల్ మరియు డంపింగ్ యార్డును పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనం, పారిశుధ్యం, ఉపాధ్యాయుల హాజరు తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత నిస్తూ, ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తూ, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా కృషి చేస్తుందన్నారు.

పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు చదువుపై మరింత దృష్టి సారించాలని సూచించారు. హాల్ టికెట్లు అందాయా, అందులో వివరాలు సరిగ్గా ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలకు రివిజన్ చేస్తున్నారా అని ప్రశ్నిస్తూ ఎలాంటి ఆందోళనలకు గురికాకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలని విద్యార్థులను ప్రోత్సహించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన షెడ్యూల్ సరిగా అమలు కావడం లేదని గుర్తించిన కలెక్టర్, సంబంధిత సంస్థకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు గుడ్లు అందించడం లేదని గమనించి, వెంటనే అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాల హెడ్‌మాస్టర్ అనుమతి లేకుండా గైర్హాజరు కావడంపై ఆగ్రహించిన కలెక్టర్ హెచ్‌ఎంకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని, అదే విధంగా కొంతమంది ఉపాధ్యాయులు గైర్హాజరు కావడం పై ఎంఈఓ వివరణ ఇవ్వాలని, పర్యవేక్షణ లోపించినందుకు ఎంఈఓకు కూడా షోకాజ్ నోటీసు ఇవ్వాలని జిల్లా విద్యాధికారికి సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించబోమని కలెక్టర్ స్పష్టం చేసారు. శానిటేషన్ గ్రాంట్ కింద ఎంత మందిని ఎంగేజ్ చేసుకుంటున్నారో, వారి పేర్లు, ఎప్పటి వరకు పేమెంట్ చేశారన్న వివరాలను అందించాలని సూచించారు. పాఠశాలలో పారిశుధ్య నిర్వహణ సరిగ్గా లేకపోవడం , డైనింగ్ హాల్ సరిగా శుభ్రం చేయకపోవడం పై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని డంపింగ్ యార్డును పరిశీలించిన కలెక్టర్, అక్కడ మంటలు చెలరేగిన ప్రాంతాన్ని 24 గంటల్లో వాటర్ ట్యాంకర్ల సహాయంతో పూర్తిగా ఆర్పివేయాలని ఆదేశించారు.

సెగ్రిగేషన్ ప్రాంతంలో ఉన్న లెగసీ వ్యర్థాలను 48 గంటల్లో పూర్తిగా తరలించి ఆ ప్రదేశాన్ని శుభ్రం చేయాలని సూచించారు. డంపింగ్ యార్డ్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అక్రమంగా చెత్త వేయకుండా 24 గంటల పర్యవేక్షణ ఉండేలా ఒక కార్మికుడిని నియమించాలని ఆదేశించారు. అలాగే వ్యర్థాలను సేకరించే మున్సిపల్ ఆటోలు, ప్రైవేట్ వాహనాల ద్వారా చెత్తను ఎక్కడ ప్రాసెస్ చేస్తున్నారు, ఎక్కడికి తరలిస్తున్నారు అనే అంశంపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఆయా అంశాలపై వెంటనే చర్యలు తీసుకొని యాక్షన్ టేకన్ రిపోర్ట్ ను సమర్పించాలని సంబంధిత మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. ఈ సందర్భనలో కలెక్టర్ వెంట మున్సిపల్ చైర్ పర్సన్ సుమలత, మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ఆశీస్సులు తీసుకున్న ఆదర్శ్ రెడ్డి దంపతులు

## పటాన్‌చెరు బీఆర్ఎస్ బలోపేతంపై చర్చ

**రామచంద్రపురం(సిరి న్యూస్ 09) :** పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి, భారతినగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి సోమవారం ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సింధు ఆదర్శ్ రెడ్డి జన్మదినం సందర్భంగా కేసీఆర్‌ను కలిసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అనంతరం పటాన్‌చెరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ పరిస్థితులు, పార్టీ బలోపేతం మరియు భవిష్యత్ కార్యాచరణపై ఆయనతో విస్తృతంగా చర్చించారు. అలాగే పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీల్లో మాజీ మంత్రి హరీశ్ రావు సూచనల మేరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి విజయాన్ని సాధించినట్లు ఆదర్శ్ రెడ్డి తెలిపారు. ఈ విజయంపై కేసీఆర్ ఆదర్శ్ రెడ్డిని అభినందించారు. పార్టీని నియోజకవర్గంలో మరింత బలోపేతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయం తో పనిచేయాలని కేసీఆర్ సూచించినట్లు తెలిపారు.







# రాష్ట్రంలోని రెండవ హజ్ హౌస్ నిర్మాణం సిద్దిపేటలోనే

- **35 సంవత్సరాల క్రితమే ఇఫ్తార్ విందును ప్రారంభించిన కేసీఆర్**
- **రంజాన్ పండుగను అధికారికంగా నిర్వహించింది కేసీఆర్ ప్రభుత్వం**
- **మాజీ మంత్రి, అసెంబ్లీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఎమ్మెల్యే హరీష్ రావు**



**సిద్దిపేట మార్చి 9 ( సిరి న్యూస్)** 35 సంవత్సరాల క్రితమే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సిద్దిపేట నియోజకవర్గం లోని చింతమడకలో ఇఫ్తార్ విందును ప్రారంభించారని మాజీ మంత్రి, డిప్యుటీ ఫ్లోర్ లీడర్ ఎమ్మెల్యే హరీష్ రావు తెలిపారు . రంజాన్ మాసం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎగ్బాల్ మినార్ ఈద్గా మైదానంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సిద్దిపేటలో ప్రారంభమైన ఇఫ్తార్ విందులు నేడు దేశవ్యాప్తంగా కొనసాగుతున్నాయన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కేసిఆర్ పాలన కొనసాగించారని గుర్తు చేశారు. రాష్ట్రంలోనే హైదరాబాద్ తర్వాత మొట్టమొదటి హజ్ హౌస్ నిర్మాణం సిద్దిపేట లోనే జరిగిందన్నారు. సిద్దిపేట అభివృద్ధిలో రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. గతంలో రంజాన్ పండుగ వచ్చిందంటే సదుపాయాల కోసం వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించడం జరిగేదని అదే కెసిఆర్ సీఎం అయ్యాక సమావేశాలు నిర్వహించక ముందే పూర్తిస్థాయి సదుపాయాలను కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్రంలోనే తొలిసారిగా ఆఖరి సఫర్ అనే అంతిమా యాత్ర వాహనాన్ని సిద్దిపేట లోనే ప్రారంభించుకున్నామన్నారు.ప్రతి సంవత్సరం తన సొంత డబ్బులతో పదిమంది




నిరుపేద ముస్లింలకు ఉమ్రయాత్రకు పంపిస్తున్నానన్నారు.విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని ముస్లిం మైనార్టీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి కెసిఆర్ ప్రభుత్వం ప్రత్యేకంగా గురుకులాలు ఏర్పాటు చేసి నమాజుతోపాటు ఇంగ్లీష్ మీడియం లో విద్య బోధన అందించిందన్నారు. రంజాన్ పండుగను అధికారికంగా నిర్వహించింది కేసీఆరేనని అన్నారు. నిరుపేదలు సైతం సంతోషంగా పండుగను జరుపుకోవాలనే ఉద్దేశంతో ప్రత్యేకంగా రంజాన్ తోపను అందించామన్నారు. సిద్దిపేట లో 700మంది కి డబుల్ బెడ్‌రూం ఇల్లు ఇచ్చామన్నారు..నిరంతరం ప్రజా సేవే తన ముఖ్య లక్ష్యమన్నారు. మాజీ డిప్యూటీ సీఎం మహమూద్ అలీ, మస్కటి అధినేత మస్కటి అలీలు మాట్లాడుతూ హరీష్ రావు సిద్దిపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలిపారన్నారు. ఇక్కడి ప్రజలు అన్నదమ్ముల కలిసిమెలిసి ఉంటారన్నారు









# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం

- **సంగారెడ్డి కలెక్టర్ పి. ప్రావీణ్య**

**పటాన్ చెరు, మార్చి 9 (సిరి న్యూస్) :**
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడటం తో పాటు పారిశుధ్యం, విద్యార్థులకు అందే సౌకర్యాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఇస్నాపూర్ లోని జెడ్పీ హైస్కూల్, డంపింగ్ యార్డు లను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనం, పారిశుధ్యం, ఉపాధ్యాయుల హాజరు తదితర అంశా లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ, విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ, ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తూ, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా కృషి చేస్తుందన్నారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు చదువుపై మరింత దృష్టి సారించాలని సూచించారు. హాల్ టికెట్లు అందాయా?, అందులో వివరాలు సరిగ్గా ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలకు రివిజన్ చేస్తున్నారా అని ప్రశ్నిస్తూ ఎలాంటి ఆందోళనలకు గురికాకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలని విద్యార్థులను ప్రోత్సహించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన షెడ్యూల్ సరిగా అమలు కావడం లేదని గుర్తించిన కలెక్టర్, సంబంధిత సంస్థకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు గుడ్లు అందించడం లేదని గమనించి, వెంటనే అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాల హెడ్ మాస్టర్ అనుమతి లేకుండా గైర్హాజరు కావడం పై ఆగ్రహించిన కలెక్టర్ హెచ్ఎం కు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని, అదేవిధంగా కొంతమంది ఉపాధ్యాయులు గైర్హాజరు కావడం పై ఎంఈఓ వివరణ ఇవ్వాలని, పర్యవేక్షణ లోపించినందుకు ఎంఈఓ కు కూడా షోకాజ్ నోటీసు ఇవ్వాలని జిల్లా విద్యాధికారికి సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించబోమని కలెక్టర్ స్పష్టం చేసారు. శానిటేషన్ గ్రాంట్ కింద ఎంత మందిని ఎంగేజ్ చేసుకుంటున్నారో, వారి పేర్లు, ఎప్పటి వరకు పేమెంట్ చేశారన్న వివరాలను అందించాలని సూచించారు. పాఠశాలలో పారిశుధ్య నిర్వహణ సరిగ్గా లేకపోవడం , డైనింగ్ హాల్ సరిగా శుభ్రం చేయకపోవడం పై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని డంపింగ్ యార్డును పరిశీలించిన కలెక్టర్, అక్కడ మంటలు చెలరేగిన ప్రాంతాన్ని 24 గంటల్లో వాటర్ ట్యాంకర్ల సహాయంతో పూర్తిగా ఆర్పి వేయాలని ఆదేశించారు. సెగ్రిగేషన్ ప్రాంతంలో ఉన్న లెగసీ వ్యర్థాలను 48 గంటల్లో పూర్తిగా తరలించి ఆ ప్రదేశాన్ని శుభ్రం చేయాలని సూచించారు. డంపింగ్ యార్డ్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అక్రమంగా చెత్త వేయకుండా 24 గంటల పర్యవేక్షణ ఉండేలా ఒక కార్మికుడిని నియమించాలని ఆదేశించారు. అలాగే వ్యర్థాలను సేకరించే మున్సిపల్ ఆటోలు, ప్రైవేట్ వాహనాల ద్వారా చెత్తను ఎక్కడ ప్రాసెస్ చేస్తున్నారు, ఎక్కడికి తరలిస్తున్నారు అనే అంశంపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయా అంశాలపై వెంటనే చర్యలు తీసుకొని యాక్షన్ టేకన్ రిపోర్ట్ ను సమర్పించాలని సంబంధిత మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. ఈ సందర్భనలో కలెక్టర్ వెంట మున్సిపల్ చైర్ పర్సన్ సుమలత, మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# కష్టాలు తీరేదెన్నడో?

- నెలలు గడుస్తున్నా తప్పని తిప్పలు
- వెంచర్ బాధిత రైతుల గోడు పట్టదా
- నత్త నడకన అధికారుల పరిష్కార చర్యలు
- గంపెడాశతో ముచ్చటగా మూడోసారి ప్రజావాణిలో రైతుల ఫిర్యాదు






**నార్సింగి, మార్చి 9 (సిరి న్యూస్):** మండల పరిధి గ్రామమైన శంఖాపూర్ లో సరైన అనుమతులు లేకుండా వెలిసిన శ్రీకర హౌసింగ్ ప్రాజెక్ట్ లిమిటెడ్ వెంచర్ వల్ల పరిసర ప్రాంత రైతులకు కలుగుతున్న కష్టాలు ఇప్పట్లో పూర్తిగా తొలిగేట్లు కనబడడం లేదు. ఓపెన్ వెంచర్ గా అనుమతులు పొంది, అనుమతులకు విరుద్ధంగా వెంచర్ చుట్టూ అక్రమ ప్రహరీ గోడలు, గేటు ఏర్పాటు చేసి రైతులకు రాకపోకలకు వీలు లేకుండా ఇబ్బందులకు గురి చేసారు. డిసెంబర్ లో చేతికి అంది వచ్చిన పంట కోత సమయం దాటి పోతుంది, కోతల కోసం తమ పొలాలకు దారి ఇవ్వండి




మహాప్రభో అని మొర పెట్టుకున్నా వెంచర్ వారు ససేమిరా ఒప్పుకోలేదు. చేసేదేది లేక రైతులు వెంచర్ ముందు రోడ్డు పై బైఠాయించి తమకు ఆత్మహత్య ఒక్కటే గతి అని తమ నిరసన తెలిపారు. అప్పట్లో విషయం తెలుసుకున్న తహసీల్దార్ గ్రేస్ బాయి, ఎస్ఐ బీమరి సృజన వెంచర్ నిర్వాహకులతో మాట్లాడి గేటుకు వేసిన తాళం తీసివేయాలని అన్నారు. అందుకు వెంచర్ వారు తాళం తీయడం కుదరదని, కావాలంటే గేటు తాళాలు గ్రామ పంచాయతీ కార్యాలయం ఇస్తామని, రైతులు పని ఉన్నప్పుడు తీసుకోవాలని అన్నారు. విషయాన్ని నిరసన తెలుపుతున్న రైతులకు తెలుపగా రైతులు మొండికేస్తూనే, సమస్యకు తొందరలోనే శాశ్వత పరిష్కారం లభించేలా చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇవ్వగా రైతులు అయిష్టంగానే ఒప్పుకున్నారు. కోతల అనంతరం నాట్లు వేసే సమయంలో కథ మళ్ళీ మొదటికే వచ్చింది. రైతులు మళ్ళీ ప్రజావాణి లో మొర పెట్టుకోగా, అప్పటి కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశానుసారం డీపీఓ యాదయ్య చర్యలకు పూనుకుని, గ్రామ పంచాయతీ కార్యదర్శి మౌనిక తో వెంచర్ నిర్వాహకులకు వెంచర్ కు ఓపెన్ వెంచర్ గా అనుమతులు ఉన్నాయని, గోడలు, గేటు రెండు రోజులలో తొలగించించాలని నోటీసులు జారీ చేశారు. నోటీసులకు స్పందించిన వెంచర్ నిర్వాహకులు ఇచ్చిన నోటీసులకు సంబంధం లేకుండా, కనీసం జవాబు పై డేట్ కూడా లేకుండా తూతూ మంత్రంగా ఏదో ఇచ్చామంటే ఇచ్చాము అన్నట్లుగా జవాబు ఇచ్చారు. నోటీసులకు వచ్చిన సమాధానం పై స్పందించిన డీపీఓ యాదయ్య డీఎల్పీఓ యాదయ్య కు క్షేత్ర స్థాయిలో వెళ్ళి వెంచర్ పరిశీలించి రిపోర్ట్ పంపాలనీ ఆదేశాలు ఇవ్వగా డీఎల్పీఓ 21 జనవరి న వెంచర్ సర్వే చేసి డీపీఓ కు రిపోర్ట్ పంపారు. డీఎల్పీఓ పర్యటన అనంతరం వెంచర్ నిర్వాహకులు కాస్త వెనక్కు తగ్గి గేటును తొలగించారు గానీ గోడలు మాత్రం తొలగించలేదు. వెంచర్ వెనుక ఉన్న పొలాలకు రైతులకు వెళ్ళేందుకు దారి లేక సమస్య మళ్ళీ మొదటికే వచ్చింది. సమస్య పై స్థానిక విలేఖరులు డీపీఓ యాదయ్య కు విషయం పై ఎన్నో సార్లు సంప్రదించారు. రిపోర్ట్ అందలేదు అని ఒకసారి, పరిశీలిస్తున్నామని ఒకసారి, మున్సిపల్ ఎన్నికల వల్ల తాత్సారం జరుగుతూ నేటి వరకు ఎలాంటి చర్యలు మాత్రం తీసుకోలేదు. సమస్య పరిష్కారం కోసం వేచి వేచి విసిగి వేసారిన రైతులు నూతన కలెక్టర్ ప్రతిమా సింగ్ అయినా తమ సమస్యను శాశ్వత పరిష్కారం చూపుతారన్న ఆశ తో సోమవారం ప్రజావాణి లో మళ్ళీ దరఖాస్తు చేశారు. ఫిర్యాదు పై వెంటనే స్పందించిన కలెక్టర్ డీపీఓ యాదయ్య కు ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించగా, వారం లోపు సమస్యకు శాశ్వతంగా పరిష్కారం చేస్తానని కలక్టర్ తో అన్నారు. నూతన కలెక్టర్ గారైనా తమ సమస్యను శాశ్వత పరిష్కారం చూపుతారని రైతులు ఆశతో ఎదురు చూస్తున్నారు. ఇక్కడ విడ్డూరమైన విషయం ఏమిటంటే వెంచర్ కు గోడలు ఏర్పాటు చేసిన వారు మొత్తం వెంచర్ కు యజమానులు కాకుండా వెంచర్ లో నామ మాత్రంగా నాలుగు ప్లాట్లు కొన్న వారు మొత్తం వెంచర్ లోనే రైతులకు రాకపోకలకు వీలు లేకుండా అడ్డుగోడలు, గేటు ఏర్పాటు చేయడం. అన్ని విషయాలు తెలిసినా అధికారులలో వెంచర్ నిర్వాహకుల పై ఉన్న ప్రేమ రైతుల పై కనబడడం లేదు. ముచ్చటగా మూడోసారి ప్రజావాణి లో ఫిర్యాదు చేసిన రైతులు తమ సమస్య తప్పకుండా పరిష్కారం జరుగుతుందని గంపెడాశతో ఎదురు చూస్తున్నారు.










# ప్రజావాణి అర్జీలపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

- పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులను అర్హత మేరకు త్వరితగతిన పరిష్కరించాలి
- జిల్లా అధికారుల క్షేత్రస్థాయి పర్యటనలలో పాల్గొనాలి
- చిత్తశుద్ధితో ప్రభుత్వ పథకాలు ప్రజలకు
- అత్యంత చేరవు చేయాలి
- ప్రజావాణిలో 80 దరఖాస్తులు స్వీకరణ
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ ప్రతినిధి, మార్చి09(సిరి న్యూస్) ప్రజావాణి అర్జీల పై ప్రత్యేక శ్రద్ధ అవసరమని పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, అధికారులందరూ క్షేత్రస్థాయిలో పర్యటించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ ప్రజావాణి హాలులో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి 80 వినతుల స్వీకరించారు. గతవారం ప్రజల నుండి స్వీకరిం చిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు తీసుకున్న చర్యలపై శాఖల వారీగా అడిగి తెలుసుకున్నారు స్వీకరించిన ఆర్జీలకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలని, క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను వెంటనే పరిశీలించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారుల కు స్పష్టం చేశారు. అనంతరం అధికారులతో ప్రజా వాణి అర్జీలపై, అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలపై సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులందరూ క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించాలని, అభివృద్ధి పథకాలపై స్పష్టమైన నివేదికలు అందజేయాలని ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యాన్ని సహించమని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. శాఖల వారీగా పనితీరు మరింత మెరుగుపడే దిశగా పటిష్ట కార్యచరణ ద్వారా ముందుకు పోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.









# మేము ప్రజలకు జవాబుదారి

- ట్యాక్స్ పెంచితే సహించేది లేదు
- ప్రజలను ఇబ్బంది పెట్టె నిర్ణయాలు తీసుకోవద్దు
- వేసవి లో నీటి ఏద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలి
- పారిశుధ్య నివారణకు ప్రత్యేక దృష్టి
- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు



**మెదక్ ప్రతినిధి, మార్చి09(సిరి న్యూస్)** మేము ప్రజలకు జవాబుదారి. ప్రజలను ఇబ్బంది పెట్టె నిర్ణయాలు తీసుకోవద్దు.ఇంటి పన్ను పెంచుతామన్న అధికారులు తమ నిర్ణయాన్ని ఉపసంహారించుకోవాలని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావ్ అన్నారు.మెదక్ మున్సిపల్ తొలి సర్వ సభ్య సమావేశం మున్సిపల్ చైర్ పర్సన్ కాసుగు రాధిక భూపతి రాజ్ అధ్యక్షతన మున్సిపల్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి అతిధులుగా ఎమ్మెల్యే రోహిత్ రావ్,గ్రాడ్యూయేట్ ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా రోహిత్ రావ్ మాట్లాడుతూ ప్రజలపై ట్యాక్స్ లు పెంచుతామంటే ఊరుకునేది లేదన్నారు.అధికారుల నిర్ణయాలు ప్రజలకు మేలు చేసే విదంగా ఉండాలన్నారు.పారిశుధ్య నివారణకు ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. 70శాతం మంది కొత్త కౌన్సిలర్లే ఉన్నారని, వారికోసం అధికారులు కో ఆర్డినేషన్ మీటింగ్ పెట్టాలని సూచించారు. కౌన్సిలర్ల నిర్ణయాలను అధికారులు గౌరవించాలన్నారు.పట్టణ అభివృద్ధియే తమ లక్ష్యమన్నారు. గత పదేళ్ల లో మెదక్ అభివృద్ధి కి ఎలాంటి నిధులు రాలేదని విమర్శించారు. మెదక్ అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని వాపోయారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో వందల కోట్ల నిధులు తెచ్చామని, భవిష్యత్ లో మరిన్ని నిధులు తెచ్చి మెదక్ పట్టణాన్ని సుందర నందనవనంగా తీర్చిదిద్దుతామన్నారు.వేసవి దృష్టి లో పెట్టుకొని నీటి ఏద్దడి టలెత్తకుండా ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేయాలని, అవసరమైతే బోర్లు అద్దెకు తీసుకోని ట్యాంకర్ల ద్వారా ద్వారా ప్రజలకు నీటిని సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు.గత ప్రభుత్వం తెచ్చిన మిషన్ భగీరథ పథకం పూర్తిగా ఫెయిల్ అయిందన్నారు.పైపు లైనింగ్ కోసం రోడ్లన్నీ ధ్వంసం చేశారన్నారు. వెనుకబడ్డ మెదక్ ప్రాంతానికి ఎమ్మెల్సీ నిధులు అత్యధికముగా కేటాయించాలని ఎమ్మెల్సీ ని కోరారు. అనంతరం ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి మాట్లాడుతూ రానున్నది వేసివి కాలం కావడంతో ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. ఏ వార్డులో నిధులు అవసరం ఉన్న తనను సంప్రదించలన్నారు.పార్టీలకతీతంగా నిధులు కేటాయించేందుకు తాను సిద్ధంగా ఉన్నానన్నారు.ఈ సందర్భంగా సర్వసభ్య సమావేశంలో పట్టణ సమస్యలపై హాట్ హాట్ గా చర్చ చర్చ జరిగింది. తాగునీరు, పారిశుధ్యం,కోతులు, కుక్కల నివారణ, రోడ్ల మరమ్మతులపై పలువురు సభ్యులు సభ దృష్టికి తెచ్చారు.పట్టణ అభివృద్ధి పనులు, తాగునీటి సరఫరా, పారిశుధ్యం, డ్రైనేజీ సమస్యలు, రోడ్ల మరమ్మతులు తదితర అంశాలపై సభ్యులు విస్తృతంగా చర్చించారు. మున్సిపల్ అధికారులు పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిని వివరించారు. వార్డు స్థాయిలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరగా పరిష్కరించాలని కౌన్సిలర్లు కోరారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సరఫరా అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని చైర్ పర్సన్ కాసుగు రాధిక భూపతి రాజ్ అధికారులను ఆదేశించారు.వార్డుల సమస్యలు ప్రస్తావించిన కౌన్సిలర్లు పలువురు కౌన్సిలర్లు తమ వార్డుల్లో ఎదురవుతున్న సమస్యలను సమావేశంలో ప్రస్తావించారు. చెత్త సేకరణ సరిగా జరగకపోవడం, పాడైన రోడ్లు, డ్రైనేజీ సమస్యలు, వీధి దీపాల సమస్యలను వెంటనే పరిష్కరించా లని అధికారు లను కోరారు.అభివృద్ధి పనులపై సమీక్ష పట్టణంలో జరుగుతున్న రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ పనులు, పారిశుధ్య నిర్వహణపై అధికారులు వివరాలు అందించారు. పెండింగ్ పనులను వేగవంతం చేయాలని సభ్యులు సూచించారు.వేసవికి ముందే తాగునీటి ఏర్పాట్లు వేసవి కాలంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని చైర్ పర్సన్ అధికారులను ఆదేశించారు. అవసరమైతే అదనపు నీటి ట్యాంకర్లను ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, కౌన్సిలర్లు అరుణార్తి వెంకట రమణ, శివ రామకృష్ణ, జుబేర్, బట్టి ఉదయ్, శంసున్నిస్సా బేగం,దొంతి లక్ష్మి,హరిత, జుబేర్, గంట సంపత్, గౌస్ ఖురేషి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిలతో పాటు సంబంధిత శాఖల అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.



# పన్ను పెంచితే ఊరుకునేది లేదు

- మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు
- 9వవార్డులో పెంచిన ఇంటి పన్నును వెంటనే తగ్గించాలి, వార్డులో అంగన్వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి
- 9వ వార్డ్ కౌన్సిలర్ జుబేర్ అహ్మద్ డిమాండ్
- తక్షణమే స్పందించి టాక్స్ ను పెంచొద్దని కమిషనర్ కు ఎమ్మెల్యే ఆదేశం

**మెదక్, మార్చి 09 (సిరి న్యూస్) :** మెదక్ పట్టణంలో అధికంగా ఇంటి టాక్స్ పెంచడం వల్ల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే పెంచిన టాక్స్ ను ఉపసంహరించుకొని పాత టాక్స్ తీసుకోవాలని సోమవారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో 9వ వార్డ్ కౌన్సిలర్ జుబేర్ అహ్మద్ కోరారు.మరియు వార్డులో ఇప్పటివరకు కూడా అంగన్వాడీ కేంద్రం లేకపోవడం బాధాకరమని తక్షణమే అంగన్వాడి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని విన్నవించారు. వీటితోపాటు సానిటేషన్ సమస్య లేకుండా వార్డును పరిశుభ్రంగా ఉంచాలని వార్డులో సీసీ రోడ్డు, స్ట్రీట్ లైట్ లు మరియు నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరడం జరిగింది. ఎమ్మెల్యే రోహిత్ రావు వెంటనే స్పందించి ఏ ఒక్కరికి కూడా ఇంటి పన్ను పెంచితే ఊరుకునేది లేదని కమిషనర్ కు ఆదేశించారు.వాటితో పాటు అంగన్వాడీ కేంద్రాన్ని మరియు వార్డు అభివృద్ధి పనుల పైన దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు.మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు సమస్యల స్పందించి వెంటనే పరిష్కరించినందుకు 9వ వార్డు కౌన్సిలర్ జుబేర్ అహ్మద్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక
# పకడ్బందీగా నిర్వహించాలి

- మెదక్ ఆర్డిఓ రమాదేవి..
- రామాయంపేటలో విజయవంతమైన
- 5కే రన్ ప్రారంభం

**రామాయంపేట, మార్చి 9 (సిరి న్యూస్)** మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో సోమవారం ప్రజాపాలనప్రగతి ప్రణాళికలో భాగంగా 5కే రన్ నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుండి ప్రారంభమైన 5కే రన్ ను మున్సిపల్ చైర్ పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా జెండా ఊపి ప్రారంభించారు. ప్రధాన వీధుల గుండా పరిసరాల పరిశుభ్రత, పచ్చదనం, హరిత హారం కార్యక్రమాలపై నినాదాలు చేస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వీధులలో చెత్త వేయవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ రోజు వ్యాయామం చేయాలని, వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్పర్సన్ పోచమ్మల నవనీత, కౌన్సిలర్ లు గజవాడ నాగరాజు, దేవుని రంజిత్, బైరం స్వప్న, కొక్కు ప్రవీణ్, జంగంపల్లి శంకర్ గౌడ్, రవి నాయక్, మద్దెల మాధవి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చింతల స్వామి,కాంగ్రెస్ పార్టీ నాయకులు దాకి స్వామి, మున్సిపల్ సిబ్బంది, ఆర్పీలు పాల్గొన్నారు.





### విజయవంతమైన 5కే రన్...

మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో సోమవారం ప్రజాపాలనప్రగతి ప్రణాళికలో భాగంగా 5కే రన్ నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుండి ప్రారంభమైన 5కే రన్ ను మున్సిపల్ చైర్ పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా జెండా ఊపి ప్రారంభించారు. ప్రధాన వీధుల గుండా పరిసరాల పరిశుభ్రత, పచ్చదనం, హరితహారం కార్యక్రమాలపై నినాదాలు చేస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వీధులలో చెత్త వేయవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ రోజు వ్యాయామం చేయాలని, వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్పర్సన్ పోచమ్మల నవనీత, కౌన్సిలర్ లు గజవాడ నాగరాజు, దేవుని రంజిత్, బైరం స్వప్న, కొక్కు ప్రవీణ్, జంగంపల్లి శంకర్ గౌడ్, రవి నాయక్, మద్దెల మాధవి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చింతల స్వామి,కాంగ్రెస్ పార్టీ నాయకులు దాకి స్వామి, మున్సిపల్ సిబ్బంది, ఆర్పీలు పాల్గొన్నారు






### అగ్నిమాపక సిబ్బంది అవగాహన సదస్సు

రామాయంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం అగ్నిమాపక శాఖ సిబ్బంది అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలనప్రగతి ప్రణాళికలో భాగంగా అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అగ్ని ప్రమాదాల నివారణ, అగ్ని ప్రమాదంలో బాధితులను రక్షించే కార్యక్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు.

---

## కలెక్టర్ గారూ..
# శంకరం పేట కెనాల్ పూర్తిచేసి సాగునీరు ఇవ్వండి

- లేదంటే మా భూములు మాకు తిరిగి ఇవ్వండి
- ప్రజావాణి లో కామారం రైతుల డిమాండ్

**రామాయంపేట, మార్చి 9 (సిరి న్యూస్ )** కలెక్టర్ గారు శంకరంపేట కెనాల్ పూర్తి చేసి సాగు నీరు ఇవ్వండి.. లేదంటే మా భూములు మాకు అప్పగించండి అంటూ చిన్న శంకరం పేట మండలం కామారం గ్రామానికి చెందిన బాధిత రైతులు సోమవారం మెదక్ కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ కు వినతి పత్రం అందజేశారు. వివరాల్లోకి వెళ్తే.. మెదక్ నియోజక వరంలోని వేలాది ఎకరాల భూములకు సాగునీరు అందించి పాడి పంటల కు సమృద్ధి గా సాగు నీరు అందించి సస్య శ్యామలం చేస్తూ రైతాంగాభి వృద్ధి ని కాంక్షిస్తూ..గత ప్రభుత్వం సంకల్పించి కాళేశ్వరం జలాలు కొండపోచమ్మ సాగర్ నుండి శంకరంపేట కాలువ నిర్మాణ పనుల లో భాగంగా మండల పరిధి లోని కామారం గ్రామం రెవిన్యూ పరిధి లో సుమారు 40 ఎకరాలు భూమిని సేకరించారని దాదాపు 90 శాతం పనులు చేసి మూడు సంవత్సరాలు గడిచినా మిగతా 10 శాతం పనులు అర్ధాంతరంగా నిలిచిపోవడం.. తద్వారా ఇక్కడి రైతాంగానికి తీవ్ర నిరాశ కలిగించిందని కాలువ నిర్మాణ పనులకు భూసేకరణ లో భాగంగా భూమిఇచ్చిన రైతులు ఆవేదన చెందుతున్నారు సోమవారం కామారం గ్రామానికి చెందిన శంకరం పేట పీఏసీఎస్ మాజీ చైర్మన్,రామాయంపేట ఏఎంసీ మాజీ వైస్ ఛైర్మన్ రాజిరెడ్డి మాజీ సర్పంచ్ లు పూలపల్లి యాదగిరి యాదవ్ జమాల్పురి రమేష్ ల ఆధ్వర్యంలో పలువురు రైతులు ప్రజావాణిలో కలెక్టర్ ప్రతిమసింగ్ ను కలిసి కాలువ పనులు పూర్తి చేసి సాగునీరు అందించాలని. పనులు చేయడం సాధ్యం కాని పక్షంలో తిరిగి తాము ఇచ్చిన భూములను తమకు అప్పగించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు ఇందుకు భూసేకరణ సమయం లో తమకు అందించిన పరిహారాని కి అవసరమైతే బ్యాంకు వడ్డీ తో కలిపి మొత్తం ప్రభుత్వాన్ని కి చెల్లిస్తామని వారు తెలిపారు.



---

# రుణాల లక్ష్య సాధనకు బ్యాంకులు కృషి చేయాలి

- సంగారెడ్డి అదనపు కలెక్టర్ ఆర్.డి. మాధురి

**సంగారెడ్డి, మార్చి 9 (సిరి న్యూస్) :** జిల్లాలో ప్రాధాన్యతా రంగాలకు రుణాల మంజూరును పెంచేందుకు బ్యాంకులు ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ ఆర్.డి. మాధురి సూచించారు. డిసెంబర్ 2025 త్రైమాసికానికి సంబంధించిన జిల్లా సంప్రదింపుల కమిటీ, జిల్లాస్థాయి సమీక్ష కమిటీ సమావేశాన్ని సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించారు. సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ ఆర్.డి. మాధురి అధ్యక్షత వహించగా, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ నర్సింగ్ రావు సమావేశాన్ని సమన్వయం చేశారు. ఈ సమావేశానికి ఆర్బిఐ ఏ జి ఎమ్ శ్రీనివాస్ వెన్న, నాబార్డ్ ఏజీఎమ్, డి డి కృష్ణతేజ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ హెడ్ సిద్దిపేట శ్రీనివాస్, జిల్లా పరిషత్ సీఈఓ జానకిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, అన్ని బ్యాంకుల కంట్రోలర్లు హాజరయ్యారు. సమావేశంలో డిసెంబర్ 2025 త్రైమాసికానికి సంబంధించిన బ్యాంకింగ్ కార్యకలాపాలపై జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ వివరాలు సమర్పించారు. జిల్లాలో పంట రుణాల లక్ష్యం రూ.2244. 72 కోట్లకు గాను 65.93 శాతం, మొత్తం వ్యవసాయ రుణాల లక్ష్యం రూ.4232.98 కోట్లకు గాను 62.97 శాతం, మొత్తం అడ్వాన్సు లు రూ.16082.57 కోట్లకు గాను 68.89 శాతం సాధించినట్లు తెలిపారు. అదే విధంగా విద్యా రుణాలు, గృహ రుణాలు, ఎంఎస్ఎంఈ రుణాలు, స్వయం సహాయక సంఘాల రుణాలు తదితర రంగాల వారీగా లక్ష్యాలు, సాధించిన ప్రగతిపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాధురి మాట్లాడుతూ, ప్రాధాన్యతా రంగాల రుణాల మంజూరులో బ్యాంకులు మరింత చురుకుగా పనిచేసి లక్ష్యాలను సాధించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆర్బిఐ ఏజీఎం శ్రీనివాస్ మాట్లాడుతూ బ్యాంకులకు కేటాయించిన గ్రామాల్లో ప్రధానమంత్రి జనసురక్ష పథకాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఎక్కువ మంది లబిదారులను నమోదు చేయాలని సూచించారు. రీకేవైసీ ప్రక్రియను పూర్తి చేయడం, నిర్విరామంగా ఖాతాలను నిర్వహించుకోవడం గురించి వినియోగదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. నాబార్డ్ ఏజీఎం కృష్ణతేజ మాట్లాడుతూ వ్యవసాయ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి, కిసాన్ క్రెడిట్ కార్డ్, పశుసంవర్ధక మరియు మత్స్యరంగ రుణాల కింద అర్హులైన లబ్దిదారులకు మరింతగా రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లకు సూచించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ జానకి రెడ్డి, ఎస్సీ, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ తుల్జా నాయక్, ఎస్టీ, బీసీ కార్పొరేషన్లు, డిఆర్డిఏ, డిఐసి తదితర విభాగాల అధికారులు, బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.



# తెల్లాపూర్‌లో మినీ స్టేడియం కోసం విజ్ఞప్తి



- టెక్నో సిటీలో 12 ఎకరాల స్థలాన్ని ఆట స్థలంగా కేటాయించాలి
- డిప్యూటీ కమిషనర్‌ను కలిసిన స్థానికులు

**రామచంద్రపురం (సిరి న్యూస్ 09):** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని టెక్నో సిటీ ప్రాంతంలో సుమారు 12 ఎకరాల స్థలాన్ని ఆట స్థలంగా కేటాయించాలని గ్రామస్తులు అధికారులను కోరారు. ఈ మేరకు పటాన్‌చెరు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు.తెల్లాపూర్ గ్రామ ప్రజలతో పాటు ఇందిరా నగర్ మరియు పరిసర కాలనీల నివాసితులు, అలాగే తెల్లాపూర్‌లో ఉన్న గేటెడ్ కమ్యూనిటీల ప్రజలకు ఉపయోగపడే విధంగా ఈ స్థలాన్ని ఆట స్థలంగా అభివృద్ధి చేయాలని కోరారు. ప్రస్తుతం డివిజన్‌లో సరైన ఆట స్థలం లేక యువత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రతినిధులు వివరించారు.యువత క్రీడలను ప్రోత్సహించేందుకు, ప్రాంతీయ క్రీడా కార్యకలాపాలకు ప్రోత్సాహం కల్పించేలా ఆ ప్రాంతంలో మినీ స్టేడియం నిర్మించాలని డిప్యూటీ కమిషనర్‌ను కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎక్స్ ఆర్మీ మల్లేపల్లి రాజేందర్ రెడ్డి, టిన అధ్యక్షుడు రమణ, శ్రీనివాస్ రెడ్డి, దీప్తి, రవీందర్ రెడ్డి, మదన్ మోహన్, రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామానికి చెందిన పలువురు యువకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# మహిళా దినోత్సవ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను సన్మానించిన పాఠశాల సిబ్బంది



**వెల్దుర్తి, మార్చ్ 09, (సిరి న్యూస్):** <వెల్దుర్తి మండలంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళ ఉపాధ్యాయులకు, అలాగే పారిశుధ్య కార్మికులకు ప్రధానోపాధ్యాయులు సాంబయ్య ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు సాంబయ్య మాట్లాడుతూ ముందుగా మహిళా ఉపాధ్యాయులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేస్తూ, మహిళలు సమాజానికి నిజమైన వెన్నుముకలు, వారు విద్యావంతులు అయితే సమాజం అభివృద్ధి చెందుతుంది, మీరు మా పాఠశాలలో విద్యార్థులకు విద్యను అందిస్తున్నారు. మీ సేవలు అభినందనీయం అని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, ఉపాధ్యాయులు వెంకటస్వామి, శ్రీనివాస్, నరసింహారెడ్డి ,విజయమోహన్ ,ఖదీర్ ,రాము, వెంకట్ రెడ్డి , ధనరాజ్, ల తోపాటు మహిళా ఉపాధ్యాయులైన అర్చన ,నవనీత అమూల్య ,శైలజ వాణిశ్రీ ,జయసుధ, పద్మజ, రేణుక ,రాధిక ,సి ఆర్ పి రాజు ,జూనియర్ అసిస్టెంట్ మల్లేష్ మొదలైన వాళ్లు పాల్గొనడం జరిగింది.

# గీతంకు వన మహోత్సవ అవార్డు







**పటాన్ చెరు, మార్చి 9, (సిరి న్యూస్):** హైదరాబాదు లోని గీతం డీమ్ విశ్వవిద్యాలయం గత ఏడాది (2025 లో) చేపట్టిన పర్యావరణ స్థిరత్వం, హరిత కార్యక్రమాల నిరంతర నిబద్ధతకు గుర్తింపుగా వన మహోత్సవ అవార్డు - 2026తో సత్కరించారు. హైదరాబాదులో జరిగిన కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ యొక్క 2025-26 వార్షిక సమావేశంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. తెలంగాణ ప్రభుత్వ కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాలు, గనులు, భూగర్భ శాఖల మంత్రి జి.వివేక్ వెంకట స్వామి చేతుల మీదుగా గీతం హైదరాబాదు రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ ఈ అవార్డును అందుకున్నారు. పెద్ద యెత్తున మొక్కలు పెంచడం, ప్రాంగణంలో పర్యావరణ హిత అవగాహనా కార్యక్రమాలను నిర్వహించి, పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహిస్తున్న సంస్థలకు ఈ అవార్డును ప్రదానం చేస్తారు. గీతం హైదరాబాదు ప్రాంగణం నిరంతరం మొక్కల పెంపకం, పర్యావరణ అవగాహనా సదస్సులు, సమాజాభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోంది. తద్వారా విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో చురుకుగా పాల్గొనడానికి, ప్రాంగణంలో ఆ సంస్కృతిని నిరంతరం కొనసాగించేలా ప్రోత్సహిస్తోంది. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, వివిధ స్కూళ్ల డైరెక్టర్లు, ప్రిన్సిపాళ్లు, పలు విభాగాల అధిపతులు తదితరులు ప్రతిష్టాత్మక వన మహోత్సవ అవార్డును అందుకున్నందుకు హర్షం వెలిబుచ్చారు. పర్యావరణ బాధ్యత, స్థిరమైన అభివృద్ధికి విశ్వవిద్యాలయం యొక్క నిరంతర నిబద్ధతకు గుర్తింపుగా వారు అభివర్ణించారు.

# మునిపల్లి విద్యుత్ సమస్యలకు చెక్



**మునిపల్లి, మార్చి 9 (సిరి న్యూస్):** మునిపల్లి గ్రామంలో ఉన్న పాత విద్యుత్ స్తంభాల మరమ్మత్తులు చేయడంతో పాటు కొత్త విద్యుత్ స్తంభాలు మరియు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామ సర్పంచ్ రాజగోని సౌందర్య నరేందర్ గౌడ్ సంగారెడ్డి జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈకు వినతి పత్రం సమర్పించారు.వినతి పత్రాన్ని స్వీకరించిన జిల్లా ఎస్ఈ వెంటనే స్పందించి అవసరమైన పనులకు సాంక్షన్ ఇవ్వడం జరిగింది. గ్రామ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా త్వరగా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీనిపై స్పందించి సాంక్షన్ చేసిన ఎస్ఈకు మునిపల్లి గ్రామం తరపున సర్పంచ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# తూప్రాన్ పట్టణ ప్రజా పాలనలో కలెక్టర్ ప్రతిమ సింగ్



**తూప్రాన్ మార్చ్ 9 సిరి న్యూస్ :** తూప్రాన్ మున్సిపాలిటీలో లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజు జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ తూప్రాన్ మున్సిపాలిటీలో పర్యటించారు డంపింగ్ యార్డ్ ను పరిశీలించి పలు వార్డులలో పర్యటించి పారిశుధ్య పనుల పట్ల కమీషనర్ గణేష్ రెడ్డి కు పలు సూచనలు ఇవ్వడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రజని రవీందర్ గౌడ్ వైస్ ఛైర్పర్సన్ కొక్కొండ సమతా కాశిరెడ్డి వార్డు కౌన్సిలర్స్ బొడ్డు రాధా కుమారి లక్ష్మి జైపాల్ రాథోడ్ చెలిమల రాములు భైరం సత్యలింగం తూప్రాన్ అర్డీఓ జయచంద్ర రెడ్డి తహసీల్దార్ చంద్ర శేఖర్ రెడ్డి పాల్గొన్నారు

# కంకోల్‌కు మౌలిక వసతులు కల్పించండి



**మునిపల్లి, మార్చి 9 (సిరి న్యూస్):**
మునిపల్లి మండల పరిధిలోని కంకోల్ గ్రామంలో బస్ స్టాప్ లేకపోవడంతో గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజేపీ నాయకులు టోల్ ప్లాజా యాజమాన్యానికి వివరించారు. గ్రామ ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని కోరుతూ బీజేపీ నాయకులు వీరన్న పాటిల్, రాకేష్, శ్రీశైలం, విజయ్ కుమార్ స్వామి, వినోద్, ప్రవీణ్ కలిసి టోల్ ప్లాజా యాజమాన్యాన్ని కలిశారు.ఈ సందర్భంగా కంకోల్ గ్రామంలో బస్ స్టాప్ ఏర్పాటు చేయడంతో పాటు తాగునీటి కోసం ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే గ్రామంలో ఎల్ఈడీ స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని టోల్ ప్లాజా యాజమాన్యాన్ని బీజేపీ నాయకులు అభ్యర్థించారు.

# మహిళా సాధికారతే సమాజ ప్రగతికి పునాది

- అదనపు ఎస్పీ ఎస్ మహేందర్
- జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





**మెదక్ మార్చి09(సిరిన్యూస్)** మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మహిళా సిబ్బందితో కలిసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, మహిళా సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ మహిళలు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, కుటుంబ వ్యవస్థను బలోపేతం చేయడంలోనే కాకుండా దేశ అభివృద్ధిలో కూడా మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు. నేటి కాలంలో మహిళలు విద్య, వైద్యం, పరిపాలన, రక్షణ, క్రీడలు, సాంకేతిక రంగాలు సహా అన్ని విభాగాల్లో తమ ప్రతిభను చాటుకుంటూ ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. పోలీస్ శాఖలో మహిళా సిబ్బంది ధైర్యం, నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ ప్రజల భద్రతకు విశేషంగా సేవలు అందిస్తున్నారని అదనపు ఎస్పీ అభినందించారు. శాంతి భద్రతలను కాపాడడంలో మహిళా పోలీసుల పాత్ర ఎంతో ముఖ్యమని తెలిపారు. ప్రజల సమస్యలను ఓర్పుతో విని పరిష్కరించడంలో మహిళా పోలీస్ సిబ్బంది ముందుంటున్నారని అన్నారు. విధుల్లో ఉన్న సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొంటూ మహిళా పోలీస్ సిబ్బంది సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని ఆయన తెలిపారు. కుటుంబ బాధ్యతలను నిర్వహించుకుంటూనే విధుల్లో రాణించడం గొప్ప విషయమని పేర్కొన్నారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే ఏ రంగంలోనైనా విజయాలను సాధించగలరని చెప్పారు. అనంతరం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి మహిళా పోలీస్ సిబ్బందిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెదక్ డియస్పి ప్రసన్న కుమార్, ఆర్ఐ శైలెందర్, సీఐ లు సందీప్ రెడ్డి, కృష్ణమూర్తి, డీపీవో సిబ్బంది, మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యూచర్ డెవలప్మెంట్ కోసం ఆలోచన చేయండి

- మహిళా సంఘం భవనం వేరే చోట నిర్మించండి
- పైతర గ్రామస్తులు డిపిఓ కు వినతి పత్రం అందజేత

**కొల్చారం. మార్చ్ 9 (సిరి న్యూస్)** ఫ్యూచర్ డెవలప్మెంట్ కోసం ఆలోచన చేస్తూ మహిళా సంఘం భవనాన్ని వేరే చోట నిర్మించాలని మండలంలోని పైతర గ్రామస్తులు జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల మంజూరైన మహిళా సంఘం భవన నిర్మాణానికి తాము అడ్డు కాదని, నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి అణువుగా ఉన్న ఖాళీ స్థలంలో మహిళా సంఘం భవనం నిర్మించడం ఫ్యూచర్ డెవలప్మెంట్ కు ఇబ్బందికరంగా ఉంటుందని డిపిఓ దృష్టికి తీసుకువెళ్ళారు. ప్రస్తుతం ఉన్న పంచాయతీ భవనం శిథిలావస్థకు చేరుకుంటుందని దాంతోపాటు పక్కనే ఉన్న ఖాళీ స్థలంను కలుపుకొని నూతన పంచాయతీ భవనం నిర్మిస్తే బాగుంటుందని తెలిపారు. ఎందుకు సానుకూలంగా స్పందించిన డిపిఓ యాదయ్య కొల్చారం ఎంపీడీవో రఫీ ఉన్నీసా బేగం కు ఫోన్ చేసి ఫ్యూచర్ భవన నిర్మాణాల కోసం ఆలోచన చేస్తూ గ్రామసభ ద్వారానే పనులు చేపట్టాలని ఆదేశాలు ఇచ్చారు. గ్రామసభలు లేకుండా పనులు ఎట్లా చేపడుతారని పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందు చూపుతోనే గత ప్రభుత్వ హయాంలో గ్రామపంచాయతీ భవనాలు ఇరుకు గదులుగా ఉండకూడదన్న సంకల్పంతో దాదాపు రూ.13 లక్షల వ్యాయంతో నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం తో పాటు మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా విశాలంగా నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసిందని గ్రామస్థులు గుర్తు చేశారు. అప్పట్లో కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడం వల్ల పనులు చేపట్ట లేకపోయారని, ప్రస్తుతం ఉన్న పంచాయతీ భవనంలోనే పాలన కొనసాగుతుందని తెలిపారు. ప్రస్తుతం గ్రామపంచాయతీ కార్యాలయం పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో ఇరుకుగా మహిళా సంఘం భవనం నిర్మించడం సరైనది కాదని, వేరే చోట నిర్మించేందుకు ప్రజాభిప్రాయ సేకరణ చేసి ప్రణాళికలు తయారు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కుమ్మరి భూమయ్య, బోయిని అంతయ్య, బట్ట స్వామి, పుట్టి శివ, మరెల్లి ప్రభాకర్, ఆకుల కార్తీకరాజు, మాడబోయిన శేఖర్, సాయికుమార్ తదితరులు ఉన్నారు.



# బోర్‌మోటార్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**మెదక్ ప్రతినిధి, మార్చి09 (సిరి న్యూస్)** మెదక్ పట్టణంలోని 15వ వార్డులో తాగునీటి సమస్య ఉందన్న విషయాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ విజ్ఞప్తి మేరకు తాగునీటి వసతి కల్పించడం జరిగిందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. మెదక్ పట్టణంలోని 15వ వార్డులో నూతనంగా బోరుమోటార్‌ను వేయించి మోటార్ బిగించి ప్రారంభించినట్లు తెలిపారు. ప్రజలకు పట్టణంలో ఎక్కడ నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతీవార్డులో కనీస వసతులు కల్పించేలా చూడాలని, ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధిక భూపతి రాజ్ వైస్ చైర్మెన్ దొంతి నరేష్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు,వార్డు ప్రజలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# విద్యుత్ దీపాలేక ఇబ్బంది



**పాపన్నపేట్ మార్చు 9 (సిరి న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన ఏడు పాయల పుణ్యక్షేత్రం వద్ద విద్యుత్ దీపాలు లేక వచ్చే భక్తులకు చాలా ఇబ్బంది జరుగుతుందని భక్తులు వాపోయారు. మహాశివ రాత్రి జాతర సందర్భంగా భారీ ఏర్పాట్లు చేయడంతో పాటు వచ్చే భక్తులకు అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటు చేయడం బాగుందని భక్తులు అన్నారు. జాతర అనంతరం వచ్చే భక్తులకు విద్యుత్ దీపాలు లేక ఇబ్బందులు పడుతున్నామని భక్తులు తెలిపారు కనీసం రాత్రి వేళలో విద్యుత్ దీపాలు వెలిగించాలని కోరారు. ఇంతటి గొప్ప ప్రదేశానికి వచ్చే భక్తులకు అన్నిరకాల ఏర్పాట్లు చేయాలని భక్తులు కోరుతున్నారు.

# బీరప్ప జాతరకు హాజరైన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



**వెల్దుర్తి, మార్చ్ 09,(సిరి న్యూస్):** బీరప్ప స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం వెల్దుర్తి మండలంలోని రామయ్యపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ మల్లికార్జున స్వామి బీరప్ప. మరియు పోచమ్మ జాతరకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. ప్రతి ఒక్కరూ భక్తి భావన అలవర్చుకొని ఆలయాలు సందర్శించి ఆ భగవంతుని కృపకు పాత్రులు కావాలని కోరారు. అంతకుముందు ఉప్పులింగాపూర్ గ్రామంలో సర్పంచ్ భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే కు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి. మాజీ జడ్పిటిసి రమేష్ గౌడ్. రామయ్యపల్లి గ్రామ సర్పంచ్ పావని మహేందర్. వెల్దుర్తి మాజీ ఎంపీటీసీ మోహన్ రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవం సందర్భంగా న్యాయ అవగాహన సదస్సులు



- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సౌజన్య

**సంగారెడ్డి, మార్చి 9 (సిరి న్యూస్):** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సూచనలతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హత్నూర గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సాంఘిక సంక్షేమ బాలుర పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో న్యాయ అవగాహన సదస్సులు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య మాట్లాడుతూ పిల్లలు, మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండటం చాలా అవసరమని తెలిపారు. బాలలపై జరిగే లైంగిక నేరాలను అరికట్టేందుకు అమలులో ఉన్న పోక్సో చట్టం కింద కఠినమైన శిక్షలు విధించబడుతున్నాయని వివరించారు. అలాగే డొమెస్టిక్ వైలెన్స్ చట్టం ద్వారా కుటుంబంలో మహిళలు ఎదుర్కొనే హింసకు చట్టపరమైన రక్షణ లభిస్తుందని చెప్పారు. ఇటీవలి కాలంలో సోషల్ మీడియా వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ వేధింపులు, ఆన్‌లైన్ మోసాలు వంటి సమస్యల నుండి మహిళలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎలాంటి అన్యాయం జరిగినా మహిళలు భయపడకుండా చట్టపరమైన సహాయం పొందాలని, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉందని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని, ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కూడా తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులకు అవసరమైనప్పుడు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సంగారెడ్డి కార్యాలయంలో ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని చెప్పారు. అదేవిధంగా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన 99 రోజుల ప్రణాళిక కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. వృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని వైద్యులను కోరారు. గ్రామస్తులు కూడా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హత్నూర ఎస్సై శ్రీధర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వైద్యులు, గ్రామ సర్పంచ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గోపనపల్లి – తెల్లాపూర్
# రహదారి పరిశీలన..


- పటాన్‌చెరు సర్కిల్‌ను సందర్శించిన కమిషనర్ శ్రీజన




**రామచంద్రాపురం(సిరి న్యూస్ 09):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీజన మంగళవారం ఉదయం పటాన్‌చెరు సర్కిల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా గోపనపల్లి నుంచి తెల్లాపూర్ వరకు ఉన్న ప్రధాన రహదారిని ప్రత్యక్షంగా పరిశీలించి సర్వే నిర్వహించారు. ప్రాంతంలో పెరుగుతున్న జనాభా, వాహన రాకపోకలను దృష్టిలో ఉంచుకుని రహదారి అభివృద్ధి, విస్తరణ అవసరంపై అధికారులతో చర్చించారు. రహదారి పరిస్థితులు, భవిష్యత్తులో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులకు సూచనలు చేసినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కృష్ణవేణి, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఫైజాన్ అలీతో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సేవ చేయడంలో కలిగే తృప్తి మరెక్కడ లభించదు

- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావ్
- పేద మహిళలకు చీరలు పంపిణీ



**మెదక్ ప్రతినిధి, మార్చి09(సిరి న్యూస్)**సేవ చేయడంలో కలిగే తృప్తి మరెక్కడ లభించదని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావ్ అన్నారు. రంజాన్ పండగ ను ముస్లిం లు ఘనంగా జరుపుకోవాలని కోరారు.సోమవారం మెదక్ పట్టణంలోని 30వ వార్డులో కౌన్సిలర్ అరుణార్తి వెంకటరమణ ఆధ్వర్యంలో రంజాన్ సందర్భంగా ముస్లీం సోదరీమణులకు చీరలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే రోహిత్ మాట్లాడుతూ అన్ని కులాల వారు తమ సాంప్రదాయ పండుగలను ఆనందంగా గడుపుకోవాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. కులమతాలకతీతంగా ప్రజలందరు బాగుండాలని ఆయన సూచించారు. పవిత్ర రంజాన్ మాసంలో అందరు ఆనందోత్సవంతో జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో 30వ వార్డు కౌన్సిలర్ వెంకటరమణ చీరలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధిక భూపతి రాజ్, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు, వార్డు ప్రజలు ఉన్నారు.

# అంగన్వాడీలను బలోపేతం ప్రభుత్వం కృషి



**నర్సాపూర్ మార్చి 9. (సిరి న్యూస్)** ప్రభుత్వం అంగన్వాడీలను మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేస్తుందని ఐసిడిఎస్ డైరెక్టర్ శృతి ఓజా అన్నారు. సోమవారం నర్సాపూర్ మండల పరిధిలోని రెడ్డిపల్లి అంగన్వాడి కేంద్రాన్ని ఐసిడిఎస్ డైరెక్టర్ శృతి ఓజా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో కనీస సౌకర్యాలు విద్యుత్తు, మరుగుదొడ్లు, త్రాగునీరు ఉండడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలో సఖి కేంద్రాన్ని సందర్శించి సిబ్బందితో సమీక్షించారు. డి వి కేసులు స్థితిగతుల లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాలసందన నిర్మాణ పనులు జరుగుతున్న ప్రదేశాన్ని సందర్శించి 99 రోజుల్లో పూర్తి చేసే దిశగా కార్యాచరణ ప్రణాళికను తయారు చేసుకోవాలని ఆదేశించారు. పోషకాహార సేవలను బలోపేతం చేయడం అంగన్వాడి మౌలిక సదుపాయాలను పర్యవేక్షించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని సంక్షేమ శాఖ పనితీరు ఆదర్శంగా ఉందని అంగన్వాడి సెంటర్స్, సఖి కేంద్రంలో మెరుగైన సేవలు అందుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి డబ్ల్యు ఓ హేమా భార్గవి, ఐసిడిఎస్ సూపర్ వైజర్లు తదితరులు పాల్గొన్నారు.




## మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో
# స్వయం పరిపాలన దినోత్సవం



**పటాన్ చెరు, మార్చి 9 (సిరి న్యూస్):** పట్టణంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో సోమవారం నాడు స్వయం పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. డీ ఈ ఓ గా విక్రమ్, ఎం ఈ ఓ గా తేజోహార్, హెడ్ మాస్టర్ గా షఫూర జబీన్ బేగం, ఇతర ఉపాధ్యాయులు గా బిందు శ్రీ,, భవ్య, భాను బీ, రషీదా, అర్చన, సునీత, షబానా, అభిరామ్, పవన్, తదితరులు వ్యవహరించారు. స్కూల్ ఎల్ ఎఫ్ ఎల్ హెడ్ మాస్టర్ జయ, ఇతర ఉపాధ్యాయులు నస్రీన్ సుల్తానా, సంగీత, పద్మ ప్రసాద్, జ్యోత్స్న, జీవన లత, శబరి, రమేష్, ఖాజా కార్టూన్, షభియ పర్వీన్, తదితరులు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

# మార్చి 13న జాబ్ మేళా

**సంగారెడ్డి, మార్చి 9 (సిరి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్ ఆధ్వర్యంలో ప్రముఖ సంస్థ మహీంద్రా & మహీంద్రా ట్రాక్టర్ తయారీ యూనిట్, జహీరాబాద్ లో ఉద్యోగాల భర్తీ కోసం ప్రత్యేక జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ తుల్జా నాయక్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మార్చి 13న ఉదయం 9 గంటలకు సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, హనుమాన్ నగర్, ఇస్మాయిల్ ఖాన్‌పేట్ లో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళా ద్వారా 800కు పైగా ఖాళీలను ట్రైనీ అప్రెంటిస్ పోస్టుల ద్వారా భర్తీ చేయనున్నారని వెల్లడించారు. ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని తెలిపారు. అర్హత కలిగిన యువత తమ విద్యా ధ్రువపత్రాలు, ఆధార్ కార్డు, బయోడేటా, ఇతర అవసరమైన ధ్రువ పత్రాలతో జాబ్ మేళాకు హాజరై ఉద్యోగ అవకాశాన్ని పొందాలని ఆయన కోరారు.

## రెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో మహిళలకు ఘనంగా సన్మానం



**రామాయంపేట, మార్చి 9 (సిరి న్యూస్)** : చేగుంట మండలం రెడ్డిపల్లి గ్రామం లోని ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం నాడు పాఠశాలలోని ఉపాధ్యాయినీలకు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కృష్ణారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నవాత్ సురేష్ మాట్లాడుతూ మనకు ప్రేమ, సహనం, త్యాగం నేర్పేది మహిళలే అని, సమాజం లో మహిళల పట్ల గౌరవాన్ని పెంపొందించి మహిళల సమస్యలు పరిష్కరించడం, మహిళల హక్కులను కాపాడడం వారిని రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. నేడు మహిళలు ప్రపంచంలో అన్ని రంగాలలో అనగా సామాజికంగా, రాజకీ యంగా, ఆర్థికంగా, ఉద్యోగ పరంగా అనేక రంగాల్లో ము ందుకెళుతుండడం శుభపరిణామమని పేర్కొన్నారు. అనం తరం వివిధ శాఖలలో పని చేస్తున్న మహిళ ఉద్యోగులను సుమతి, రజనీ దాస్, సుమలత, మౌనిక ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు రామకృష్ణ పాల్గొన్నారు

**విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ....**

మండలం రెడ్డిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల లొ స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నవాత్ సురేష్ తెలిపారు. విద్యార్థులు బోధన అ ంశాల ను బోధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గా ఎంపీ వైష్ణవి, ప్రధానోపాధ్యాయులుగా ఎస్ నిఖిల్, ఉపాధ్యాయులుగా జోషిక, మనస్విని, శ్రీలత, సాత్విక, లహరి, స్నేహ శ్రీ, లక్ష్మీ ప్రసాద్ వరుణ్ తేజ్ గౌతం యశ్వంత్ రుత్విక్ ఆఫన్, ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. పాఠశాల ఉపాధ్యాయులు సుమతి, రజనీదాస్, రామకృష్ణ, సుమలత, మౌనిక పాల్గొన్నారు.



## పంట వివరాలను కచ్చితంగా నమోదు చేయాలి



కొల్చారం అక్టోబర్ 9( సిరి న్యూస్) కొల్చారం మండల పరిధిలోని అప్పాజీపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ సోమవారం నాడు మే 10 వ తేదీ లోపు అన్ని పంటల నమోదుకు చివరి తేదన్నారు. కొల్చారం మండలం అప్పాజీ పల్లి లో పంట నమోదు యాప్ పనితీరును క్షేత్రస్థాయిలో కలెక్టర్ పంట పొలాలకు వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంటల నమోదుకు వ్యవసాయ శాఖ గ్రామ స్థాయిలో ప్రయివేట్ సర్వేయర్ల ద్వారా డిజిటల్ పంట సర్వే కి శ్రీకారం చుట్టింది. జియోరిఫరెన్స్ చేయబడిన కాడాస్ట్రల్ మ్యాప్లు వున్న గ్రామాలలో ప్రయివేట్ సెర్వేయేర్లూ కేంద్ర ప్రభుత్వం యాప్ లో పంట నమోదు చేస్తారు. కాడాస్ట్రల్ మ్యాప్ అందుబాటులో లేని గ్రామాలలో మండల వ్యవసాయ అధికారులు రాష్ట్ర ప్రభుత్వ యాప్ ) లో పంట నమోదు చేస్తారు అన్నారు. ప్రతి రైతు పొలం వద్దకు (వాలంటీర్) అధికారి ప్రత్యక్షంగా వెళ్లి ఫోటోలు తీసి అక్కడ నుంచే ఆన్లైన్లో నమోదు అప్లోడ్ చేసేందుకు క్రాప్ బుకింగ్ పేరుతో మొబైల్ యాప్ తీసుకువచ్చిందన్నారు పంట నమోదు వివరాలను మొబైల్ యాప్ ద్వారా పక్కాగా నమోదు చేయాలని సూచించారు. రైతులు ఏపంట వేశారు? వాటికి ఏమైనా తెగుళ్లున్నాయా? అనేది గుర్తించి తీసిన ఫొటోను అక్కణ్నుంచే యాప్లో అప్లోడ్ చేస్తున్నట్లు వివరించారు.. జియో ట్యాగింగ్ ద్వారా ఆ సర్వే నంబరు పొలం నుంచే అప్లోడ్ చేశారా? లేదా అనేది వ్యవసాయశాఖ గుర్తిస్తుందని చెప్పారు. జిల్లాలో 2,85,774 ఎకరాలకు గాను ఇప్పటి వరకు 39827 ఎకరాలు నమోదు చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్వేత కుమారి దేవకుమార్, ఏ ఈ ఓ లు రైతులు పాల్గొన్నారు..

## విద్యార్థి దశ కీలకం



**పాపన్నపేట్ మార్చ్ 9 (సిరి న్యూస్):** ప్రాథమిక పాఠశాల నాగసానిపల్లి లో సోమవారం నాడు స్వయం పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులు వివిధ బాధ్యతలు నిర్వర్తించారు. డీఈఓ గా అశ్విత, ఎంఈఓ గా తులసిప్రియ, ప్రధానోపాధ్యాయులుగా సాత్విక్, ఉపాధ్యాయులుగా ముస్కాన్ ,వైష్ణవి, లక్ష్మీ దుర్గ, రిషిత, శివాని ,చిత్ర ,సాత్విక్, షోహన్, నిశాంత్, గౌడ్ , మేనక, మరియు అటెండర్ గా హరిప్రసాద్ బాధ్యతలు నిర్వర్తించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్, ఉపాధ్యాయులు సుధారాణి ,రాజు, శ్రవణ్ పర్యవేక్షించారు. ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ దండెం సుశీల ,చైర్మన్ చంద్రమ్మ లు హాజరైనారు. స్కావెంజర్ సాయమ్మ తల్లిదండ్రులు మానస, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర కళ్యాణం



**పాపన్నపేట్ మార్చు 9 (సిరి న్యూస్):** మండల పరిధిలో గల అబ్లాపూర్ గ్రామంలో మంగళవారం రోజు వెంకటేశ్వర స్వామి కి కళ్యాణం జరుగుతుందని దేవాలయ వ్యవస్థాపకులు నీరుడి నారాయణ తెలిపారు. ఆలయ దశమ వార్షికోత్సవం పురస్కరించుకొని వెంకటేశ్వర స్వామి, శివపార్వతుల కళ్యాణం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి రంగంపేట పీఠాధిపతి శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారు విచ్చేయనున్నట్లు తెలిపారు భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారి ధరించుకోవాలని కోరారు.

## కార్పొరేషన్ రుణాలిచ్చి
## కార్యకర్తలను ఆదుకోండి



**సిద్దిపేట మార్చి 9( సిరి న్యూస్)** కాంగ్రెస్ పార్టీ లోని దళిత కార్యకర్తల కు అత్యధికంగా కార్పొరేషన్ ఋణలిచ్చి ఆదుకోవాలని చిన్నకోడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ఎ స్సి కార్పొరేషన్ చైర్మన్ నగరి గారి ప్రితంను కోరారు. ఈ సందర్భంగా సోమవారం హైదరాబాద్ మసాబ్ ట్యాంక్ లోని కార్యాలయంలో టీపీసీసీ సెక్రటరీ దేవులపల్లి యాదగిరి, సిద్దిపేట కౌన్సిలర్ సాకి ఆనంద్ తో కలిసి చిన్నకోడూరు, నంగునూర్ మండలాలకు చెందిన నిరుద్యోగ దళితులకు నిధులు ఇచ్చి ఉపాధి కల్పించి ఆదుకోవాలని వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రితం మాట్లాడుతు గత BRS ప్రభుత్వం దళితుల నిధులు ఇతర పథకాలకు వాడుకుని వారికీ తీరని అన్యాయం చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ కి నమ్మకంగా ఉండి కొన్ని దశబ్దాలుగా పనిచేస్తు పార్టీకి విధేయులుగా, నిస్వార్థంగా ఉన్నా దళిత యువకుల వచ్చే బడ్జెట్ లో చిన్నకోడూరు మండలనికి అత్యధికంగా రుణాలు ఇచ్చి ఆదుకుంటనని హామీచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో, నంగునూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బాగు శ్రీకాంత్ యాదవ్ లు పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.